అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

గిరిజన దర్బార్‌లో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు

గిరిజనుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు

భద్రాచలం, మార్చి 17 : అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ అన్నారు. భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆదివాసీ గిరిజనుల నుంచి ఏపీవో అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టా భూములకు రైతు బంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. గిరిజనుల నుంచి స్వీకరించిన అర్జీలను ఆన్‌లైన్ చేయించి, ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్‌వో భాస్కరన్, ఎఫ్‌డీసీ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అంద జేత

పరీక్ష సామగ్రి ఇస్తున్న ఎంఈవో జగన్

టేకులపల్లి, మార్చి 17: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఇతర విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం వీడ్కోలు పలుకుతూ వేడుక నిర్వహించారు. వారికి పరీక్ష సామగ్రిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనారాణి, ఎంఈవో జగన్ అందించారు. ప్రధానోపాధ్యాయుడు మెరుగు శ్రీనివాసరావు, సీనియర్ అధ్యాపకులు బసవమ్మ, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

టేకులపల్లి, మార్చి 17: మండలంలోని బొమ్మనపల్లి, కోయగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో మంగళవారం ఉదయం 9.00 నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత కారణంగా సరఫరాను నిలిపివేయనున్నట్లు వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏరియా పర్సనల్ విభాగం సమీక్ష

మణుగూరు టౌన్, మార్చి 17: మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో పర్సనల్ విభాగం అధికారులతో డీజీఎం పర్సనల్ రమేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2020 నుంచి 24 వరకు గైర్హాజరైన కార్మికుల చార్జిషీట్ విచారణ ప్రక్రియపై సమీక్షించారు. సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ఓంకార్ బాపు, చంద్రకిరణ అరుణ్ తేజ, వంశీకృష్ణ, పి.లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

టెక్నీషియన్స్‌కు డీ గ్రేడ్ పదోన్నతుల పత్రాలు ఇవ్వాలి

మణుగూరు టౌన్, మార్చి 17: సింగరేణి మణుగూరు ఏరియాలో డీ గ్రేడ్ అర్హత కలిగిన టెక్నీషియన్లకు డీ గ్రేడ్ పదోన్నతుల పత్రాలు అందించాలని ఏరియా ఎస్‌వోటు జీఎం శ్యాంసుందర్‌కు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. జీఎం కార్యాలయంలో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. బంగారి పవన్‌కుమార్, మస్తాన్, నరేష్, రఫిక్‌లు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల పరిశీలన

ఇల్లెందు, మార్చి 17: స్థానిక 24వ వార్డులోని అంగన్‌వాడీ పాఠశాలలో ఇంకుడు గుంతను మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు. మున్సిపల్, అంగన్‌వాడీ సిబ్బందితతత పాల్గొన్నారు.

పాత వాహనాలు దగ్ధం

ములకలపల్లి, మార్చి 17: వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ అయిన మూడు ఆటోలను, ట్రాలీని అధికారులు స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డు పక్కన ఉంచారు. వీటికి సోమవారం నిప్పంటుకుంది. మంటలు ఎగిసిపడ్డాయి. వాటిని స్థానికులు అతి కష్టంగా ఆర్పేశారు. దీనిపై ఎస్సై రాజశేఖర్‌ను 'నమస్తే' వివరణ కోరింది. కాలిపోయిన ఆ వాహనాలతో తమకు సంబంధం లేదని చెప్పారు. తమకు సంబంధించిన వాహనాలను కొత్త స్టేషన్‌కు ఎప్పుడో తీసుకెళ్లామన్నారు. కాలిపోయిన ఈ వాహనాలు.. ఆర్టీవో వాళ్లు సీజ్ చేసినవని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
PLOT FOR SALE
★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

బూర్గంపహాడ్, మార్చి 17: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక ధేహధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ అన్నారు. మండల పరిధిలోని వేపలగడ్డలో ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. తాటి సత్యనారాయణ, కుంజా చిన్న బ్బాయి, పాయం వెంకటేశ్వర్లు, సర్పా వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, కుంజా కృష్ణ, ఎడమ రామారావు, భాస్కర్, ధనసరి శ్రీను, రవి, వీర్రాజు, తాటి రామారావు, కాకా రవి, కుంజా ప్రవీణ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

సకల ఉద్యోగుల పోరు బాట

అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు.. ఇలా కింది స్థాయి ఉద్యోగులు/కార్మికులు.. తమ సమస్యలను పరిష్కరించాలంటూ, డిమాండ్లను నెరవేర్చాలంటూ పోరు బాట పట్టారు. ధర్నాలు, దీక్షలు, వినతిపత్రాల రూపంలో పోరాట కార్యాచరణకు దిగారు. - నమస్తే నెట్‌వర్క్



ఇల్లెందు రూరల్: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సమస్యలు/డిమాండ్లు: ఐసీడీఎస్‌ను నిర్వీర్యపరిచేలా ఉన్న పీఎంశ్రీ పథకం (మొబైల్ అంగన్‌వాడీ సెంటర్స్) రద్దు చేయాలి. కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలో అమలుచేయవద్దు. అంగన్‌వాడీ టీచర్స్-హెల్పర్స్‌కు కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, పీఎఫ్ ఇవ్వాలి. సర్వీసును క్రమబద్ధీకరించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలి. మినీ టీచర్స్‌కు పది నెలల వేతన బకాయిలు చెల్లించాలి. హెల్పర్లను నియమించాలి.

ఇలా.. పోరు బాట: సీఐటీయూ ఆధ్వర్యంలో వీరంతా పోరు బాట పట్టారు. ఇల్లెందు తహసీల్ కార్యాలయం ఎదుట, అశ్వారావుపేట లోని రింగ్ సెంటర్‌లో నిరసన దీక్ష చేపట్టారునిర్వహించారు. టేకులపల్లి సీడీపీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ నెల 19న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షకు దిగనున్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు/డిమాండ్లు: ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. నెలసరి వేతనం రూ.18 వేలు ఇవ్వాలి. ఈఎస్ఐ, ప్రమాద బీమా, పీఎఫ్ కల్పించాలి. వేతన బకాయిలు ఇవ్వాలి. లెప్రసీ పెండింగ్ బిల్లులు, మూడు రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి.

ఇలా.. పోరు బాట: సీఐటీయూ ఆధ్వర్యంలో వీరంతా పోరు బాట పట్టారు. ఇల్లెందు, టేకులపల్లి తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్/డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అశ్వారావుపేటలో, దమ్మపేటలో తహసీల్దార్లకు; జూలూరుపాడులో ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ నెల 19న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షకు దిగనున్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు/డిమాండ్లు: పంచాయతీల నిధులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలి. వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

ఇలా.. పోరు బాట: తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ) ఆధ్వర్యంలో జూలూరుపాడులో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.

ములకలపల్లి: వినతిపత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

జూలూరుపాడు: వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు

మిర్చి కల్లానికి నిప్పు పెట్టిన దుండగుల అరెస్ట్

పినపాక, మార్చి 17: మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 10వ తేదీన కల్లంలో ఆరబోసిన 50 క్వింటాళ్ల మిర్చికి నిప్పు పెట్టిన దుండగులను ఏడూళ్లబయ్యారం పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సీఐ వెంకటేశ్వర్లు ఇందుకు సంబంధించి వివరాలను విలేకర్లకు వెల్లడించారు. వెంకట్రావుపేటకు చెందిన పొనగంటి పురుషోత్తం 10 ఎకరాల మిర్చి సాగు చేశాడు. పంట చేతికందగా కోసిన మిరపకాయలను కల్లంలో ఆరబోసాడు. తెల్లవారే మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిద్దామనుకునే తరుణంలో గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి పెట్రోల్ పోసి కల్లానికి నిప్పంటించారు. ఈ ఘటనలో సుమారు 50 క్వింటాళ్ల మిర్చి పూర్తిగా దగ్ధమైంది. బాధిత రైతు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై రాజ్‌కుమార్ దర్యాప్తును ముమ్మరం చేసి సాక్ష్యాధారాల ఆధారంగా అదే గ్రామానికి చెందిన తాండ్ర బాలకృష్ణ, మంచర్ల వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకుని విచారించగా పాత క్షక్ష్యల నేపథ్యంలో తామే పురుషోత్తం మిర్చి కల్లానికి నిప్పంటించి దగ్ధం చేసినట్లు ఒప్పుకున్నారని, వీరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న పోలీసులు

రేషన్ బియ్యం పట్టివేత

అశ్వాపురం, మార్చి 17: లారీలో రేషన్ బియ్యం తరలిస్తుండగా సీఐ అశోక్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ ఎదుట పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మణుగూరు నుంచి పాల్వంచకు రేషన్ బియ్యం తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లారీలో 180 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రామాలయ పర్యవేక్షకునిపై దాడి

భద్రాచలం, మార్చి 17: సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పర్యవేక్షకునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న లింగాల సాయిబాబాపై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. ఆదివారం ఆలయంలో విధుల్లో ఉన్న సమయంలో సెక్యూరిటీ గార్డుగా పని చేసి ఉద్యోగం మానేసిన ఓ వ్యక్తి కొంత మంది భక్తులను దర్శనం కోసం తీసుకువచ్చారు. ఈ సమయంలో ఇరువురి మధ్య భక్తులను తీసుకొచ్చిన విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో సాయిబాబా ఇంటికి వెళ్లిన సదరు మాజీ సెక్యూరిటీ గార్డు, మరో వ్యక్తి అతనిపై దాడి చేసినట్లు సాయిబాబా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ విషయంపై విచారణ నిర్వహిస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

చర్ల, మార్చి 17: మండల పరిధిలోని ఆదివాసీ గ్రామం ఒద్దిపేటలో సనాతన ధర్మ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. హైందవ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం జరిగిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఒద్దిపేట గ్రామ సనాతన ధర్మ కమిటీ, గ్రామంలోని ఆదివాసీలు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దుమ్ముగూడెం, మార్చి 17: మండలంలోని రేగుబల్లి గ్రామంలో సోమవారం అనుమతి లేకుండా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఎస్సై గణేష్ వీరిపై కేసు నమోదు చేసి సీజ్ చేశారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తుడడడంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సింగరేణి సూపర్‌బజార్‌పై సమీక్ష

మాట్లాడుతున్న సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ

కొత్తగూడెం సింగరేణి, మార్చి 17: సింగరేణి సూపర్ బజార్‌పై జీఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పీఎం, వెల్ఫేర్) కవితానాయుడు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపర్‌బజార్ ఎండీ విలాస్ శ్రీనివాస్, డీఎం అశోక్, గోదావరి ఖని, శ్రీరాంపూర్ డీఎంలు నరేన్ చక్రవర్తి, రాజు, మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్ట్

దమ్మపేట, మార్చి 17: పెండింగ్ బిల్లుల విడుదల చేయాలన్న డిమాండుతో 'చలో హైదరాబాద్' పిలుపు నేపథ్యంలో దమ్మపేటలో మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లును, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. దీనిని వారిద్దరూ ఒక ప్రకటనలో ఖండించారు.

న్యూట్రిషన్ కిట్లు అందజేత

లక్ష్మీదేవిపల్లి, మార్చి 17: ప్రభుత్వం నిక్షయ్ సివిర్‌లో భాగంగా మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సోమవారం అందించారు. అన్ని పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతి

దమ్మపేట, మార్చి 17: మండలంలోని మందలపల్లి గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త వెంకటరామయ్య(55) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

రోడ్డు ఆక్రమణపై విచారణ జరిపించాలి

ఆళ్ళపల్లి, మార్చి 17: మండల కేంద్రంలో రోడ్డును ఓ వ్యక్తి ఆక్రమించాడని వారిపై గ్రామసభ జరిపించాలని కోరుతూ సోషల్ వర్కర్ సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటి కన్వీనర్ జలాల్, వ్యాపారస్తులు, గ్రామస్తులు, వివిధ రాజకీయ నాయకులు సోమవారం తహసీల్దార్ శకుంతలకి, ఎస్సై రతీష్‌కి వినతిపత్రం అందజేశారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ఆళ్ళపల్లి, మార్చి 17: మండల పరిధిలోని వెంకటాపురం పంచాయతీ బుసురాయి గ్రామ సమీపంలోని రాళ్ళచిలక దట్టమైన అటవీ ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం సాయంత్రం దాడి చేశారు. కొత్తగూడెం, రామవరం, పాల్వంచకు చెందిన పందెం రాయుళ్ళు ఉన్నారు. పోలీసులు కోడిపందేల స్థావరంపై మెరుపు దాడి చేసి 19 మంది పందెం రాయుళ్ళను పట్టుకొని వారి వద్ద నుంచి 38 వేలు, 6 కోళ్ళు, 19 బైకులు, 9 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. పట్టుకున్న వారిని ఆళ్ళపల్లి ఎస్సై రతీష్‌కి అప్పగించడంతో సోమవారం వారిపై ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళ లే నవ సమాజ నిర్మాణ కర్తలు

మణుగూరు టౌన్, మార్చి 17: మహిళలు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే మెరుగైన సమాజ నిర్మాణం కోసం సమయాన్ని వెచ్చించి లాభాపేక్ష లేకుండా సేవ చేయడం అభినందనీయమని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయినగర్‌లోని ఓ పంక్షన్ హాల్‌లో మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. శ్యాం, బొగ్గవరపు అంజలి, స్వర్ణ, బండారు నర్సింహారావు, చిట్టూరి శేషుబాబు, కడవెండి విశ్వనాథ గుప్తా, దింటకుర్తి బ్రహ్మయ్య, దోసపాటి నాగేశ్వరరావు, ధర్మారావు, కంకటాల సాయికుమార్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బందికి ప్రారంభమైన శిక్షణా తరగతులు

ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

కొత్తగూడెం సింగరేణి, మార్చి 17: ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బంది 35వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను సోమవారం స్థానిక ఎస్అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రారంభించారు. రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ అండ్ పీసీ ట్రైనింగ్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

అన్నపురెడ్డిపల్లి, మార్చి 17: మండలంలోని శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎస్.లెనినా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సీడీపీవో సలోమి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలపై శ్రద్ధ తీసుకోవాలి

మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

ములకలపల్లి, మార్చి 17: గిరిజనుల సమస్యలపై అధికారులంతా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని చంద్రుకుంట గ్రామంలో పోడు పట్టా రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా, పోడు పట్టా భూముల్లో బోర్లను ప్రారంభించారు. ఆదివాసీ గిరిజనుల సంక్షేమానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి ఎస్టీ కమిషన్ ఒక కోర్టులాగా పనిచేస్తున్నదని అన్నారు. ఆర్డీవో మధుసూదన్, డీఎఫ్‌వో కృష్ణ గౌడ్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మహేందర్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో రేవతి, జేవీఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : డీఈవో

డీఈవో వెంకటేశ్వరాచారి

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 17: ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు భద్రాద్రి డీఈవో వెంకటేశ్వరాచారి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు తెలిపారు. సోమవారం డీఈవో తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ ఏడాది 12,282 మంది రెగ్యులర్, 686 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. వీరి కోసం 73 కేంద్రాలు ఏర్పాటు చేశామని, 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 77 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 871 మంది ఇన్విజిలేటర్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్స్ విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, గంట ముందుగా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని చెప్పారు. పరీక్షల విధుల ఉద్యోగులు కూడా సెల్‌ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి సమస్యలు, సలహాలు కోసం 9966600698 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మార్చి 17: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

వర్గీకరణ చట్టానికి చట్టబద్ధత కల్పించాలి

నిరసన తెలుపుతున్న నాయకులు

దుమ్ముగూడెం, మార్చి 17: ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నిరసన దీక్ష చేపడతామని ఎమ్మార్పీస్, ఎంఎస్‌పీ భద్రాచలం నియోజవకర్గ కన్వీనర్ కొప్పుల తిరుపతి తెలిపారు. సోమవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో ఎమ్మార్పీస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ సమావేశాల్లో మార్చి 12న వర్గీకరణ చట్టం తీసుకొస్తామని చెప్పడం జరిగిందని, ఆ తర్వాత మాల సంఘాలు ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని కలవడంతో బిల్లు పెట్టడంలో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కొప్పుల మల్లూరు పాల్గొన్నారు.

బంగారం రికవరీ చేసిన భద్రాచలం పోలీసులు

భద్రాచలం, మార్చి 17: భద్రాచలంలోని ఇందిర మార్కెట్‌లో ఓ మహిళ మెడలో నుంచి 64 గ్రాముల బంగారు గొలుసులు ఎత్తుకెళ్లిన దొంగలను సోమవారం భద్రాచలం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారి నుంచి 64 గ్రాముల బంగారు గొలుసులను రికవరీ చేశారు. దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భద్రాచలం సీఐ బరపాటి రమేష్, ఎస్సై బి.రామకృష్ణను ఏఎస్‌పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ అభినందించారు.

కరాటేలో విద్యార్థి ప్రతిభ

మణిచంద్రతో ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి

చుంచుపల్లి, మార్చి 17: మండలంలోని ధన్బాద్‌లోగల సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థి ఠాగూర్ మణిచంద్ర.. కరాటేలో స్వర్ణ పతకం సాధించాడు. ఈ నెల 16న కొత్తగూడెం ఉర్దూఘర్‌లో జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి ఓపెన్ తైక్వాండో సబ్ జూనియర్స్ విభాగంలో ఈ ఘనత సాధించాడు. ఆ చిన్నారిని ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత

ఫోన్‌ను అప్పగిస్తున్న రవీందర్

అశ్వాపురం, మార్చి 17: మండల పరిధిలోని మనుబోతులగూడేనికి చెందిన మిడియం నర్సింహారావు ఇటీవల ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఏపీలోని వెంకటాపురం ఏలేరుకు చెందిన బండి రవీందర్ ఐటీసీలో ఫైర్ సేఫ్టీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై వస్తుండగా నర్సింహారావుకు ఫోన్ దొరికింది. ఫోన్‌నెంబర్ల ఆధారంగా విషయం తెలుసుకుని అశ్వాపురం ఎస్సై రవూఫ్ ద్వారా సోమవారం బాధితుడికి ఫోన్ అందించాడు. సెల్‌ఫోన్‌ను నిజాయితీగా అందించిన రవీందర్‌ను పలువురు అభినందించారు.

వృద్ధుడు ఆత్మహ